తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

శుక్రవారం 24 అక్టోబర్ 2025 | పేజీలు : 10





## అరుదైన రోడ్డుకు మహర్దశ

- ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణానికి నిధుల విడుదలకు మంత్రివర్గం నిర్ణయం
- అల్లాదుర్గం - మెటల్ కుంట రోడ్డుకు.."హ్యామ్ టెండర్ల ద్వారా" పనులకు శ్రీకారం

**న్యాల్‌కల్, అక్టోబర్ 23, (జనం సాక్షి) :** ఆసియా ఖండంలోనే అరుదైన రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. నిజాం నవాబుల కాలంలో నిర్మాణం చేపట్టిన రోడ్డుకు గత కొన్ని దశాబ్దాలుగా కనీస మరమ్మతులకు నోచుకోక.. ప్రయాణికులు, వాహన చోదకులకు అనునిత్యం అత్యంత పెను ప్రమాదకరంగా మారింది. ఎట్టకేలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్గరి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రోడ్డు - భవనాల శాఖాధికారులు దృష్టి సారించారు. ఇటీవల తాజాగా తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలో రోడ్ల విస్తరణ, అభివృద్ధి చేపట్టేం దుకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుం ది. ఈ మేరకు ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ప్రత్యేకంగా అల్లాదుర్గం - మెటల్ కుంట రోడ్డుకు.. "ఫోర్ లైన్ విస్తరణ" చేపట్టేందుకు ప్రత్యేకంగా.."హ్యాంమ్ టెండర్లను" ఏర్పాటు చేసింది. నాలుగు వరసల రోడ్డు విస్తరణకు రూ: 217.98 కోట్ల మేర నిధులను విడుదల చేస్తూ.. శ్రీకారం చుట్టింది.

**30 నెలల్లో పనులు చేపట్టేందుకు చర్యలు**

రాష్ట్ర మంత్రి మండలి తీర్మానం, ఉన్నతాధికారుల ఆదేశం మేరకు.. రోడ్డు భవనాల శాఖాధికారులు దాదాపు 30 నెలల్లో పనులను పూర్తి చేసేందుకు దృష్టి సారించింది. అల్లాదుర్గం, రోడ్డు భవనాల అతిథిగృహం నుండి మొదలుకొని మెటల్ కుంట, గంగువార్ ప్రధాన కూడలి వరకు నాలుగు వరసల రోడ్డు విస్తరణ పనులను చేపట్టనున్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల మీదుగా.. వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించేం దుకు ఆందోల్, నారాయణఖేడ్, జహీరా బాద్ నియోజకవర్గాల్లోని అల్లాదుర్గం, వట్పల్లి, మణూర్, రాయికోడ్, న్యాల్ కల్ మండలాల మీదుగా 30 కిలో మీటర్ల మేర రోడ్డు విస్తరణ చేపట్టనున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల మీదుగా కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు రాకపోకలు సాగిం చేందుకు మిగతా7లో



## దళారుల ప్రమేయం లేకుండా పేదలకు ప్రభుత్వ పథకాలు

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో 23 (జనం సాక్షి):** దళారుల ప్రమేయం లేకుండా పేదలకు ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన చౌదర్ పల్లి, మాచన్ పల్లి తాండా, ఫత్తేపూర్, ఓబ్లాయిపల్లి, కోడూరు, మాచన్ పల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై డ్రా ద్వారా ఎంపికైన 180 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇంటి పట్టాలను అందజేశారు. అంతకు ముందు ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను ఒక్క శాతం కూడా కట్టించి పేదలకు ఇవ్వలేదని, పేద ప్రజలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని ఆశ చూపించి మోసం చేసిందని ఆయన మండి పడ్డారు. కాని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, తొమ్మిది కోట్లు రూపాయలు మంజూరు చేయించి, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి, తాగునీరు, విద్యుత్ వంటి అవసరమైన మౌలిక వసతులు కల్పించామని ఆయన గుర్తు చేశారు. అర్హుల జాబితాలో ఎవరి ఒత్తిడి, ప్రమేయం లేకుండా అధికారులకు పూర్తి స్థాయిలో స్వేచ్ఛ ఇచ్చామని, దానితో లబ్దిదారులను గుర్తించడంలో, ఎంపిక చేయడంలో అధికారులు పూర్తి పారదర్శకంగా, రూల్స్ ప్రకారమే వ్యవహరించారని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వంలో నిజమైన లబ్దిదారులకే న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లు రానివాళ్ళు ఎట్టి పరిస్థితుల్లో ఆందోళన చెందాల్సిన అవసరం మిగతా 3లో..

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**



**చిన్నశంకరం పేట అక్టోబర్ 23 (జనం సాక్షి)** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారి కొనుగోలు కేంద్రాలను చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట కొరివిపల్లి ఎస్ కొండాపూర్ గవ్వలపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. మండలంలోని ఎస్ కొండాపూర్, అంబాజీపేట గవ్వలపల్లి కొరివి పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని విక్రయించి మా మద్దతు ధర పొందాలని సూచించారు. దళారు లను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, యాదవ రావు తో పాటు రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా సదర్ ఉత్సవాలు

**పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**అమీన్పూర్, అక్టోబర్ 23 (జనం సాక్షి)** రామచంద్రపురం యాదవ సంగం సదర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ లో ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాల్లో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యాదవులందరికి సదర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాదవ సోదరులు దున్నపోతులను అందంగా అలంకరించి.. వాటితో విన్యాసాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే ను యాదవుల సంప్రదాయ పద్ధతిలో సన్మానించారు.

## సృజనాత్మకతను పెంచేవిధంగా విద్య



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గురువారం విద్యాశాఖతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్, జిల్లా విద్యా అధికారి గోవింద రాజు పాల్గొన్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం, పాఠశాలల్లో సక్రమమైన శిక్షణా వాతా వరణం ఏర్పరచడం లక్ష్యంగా సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం లక్ష్యంగా నవంబర్ 14న జిల్లా స్థాయి స్పెల్ బీ, క్విజ్ పోటీలు నిర్వహించను న్నట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాల స్థాయి, మండల స్థాయి పోటీలు పూర్తి చేసిన అనంతరం ఉత్తమ విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయాలని మిగతా 9లో..

# ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

- ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న
- పులగుర్ల రాజేశ్వర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, బద్దిపడగ



**నంగునూరు, అక్టోబర్ 23 (జనం సాక్షి)** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అని బద్దిపడగ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పులగుర్ల రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగలోని ప్రాథమిక పాఠశాలలో ఆధ్య కంటి ఆసుపత్రి సౌజన్యంతో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పులగుర్ల రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మాధవసేవ కన్నా మానవ సేవ గొప్పది అనే నానుడిని నిజం చేస్తూ ఆధ్య కంటి ఆసుపత్రి యాజమాన్యం పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందివ్వడం అభినందనీయమని అన్నారు. మానవతా దృక్పథంతో తమ పాఠశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో విద్యార్థులతో పాటు గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో విద్యార్థులతో పాటు గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేయడం చేశారు. కంటి శస్త్ర చికిత్స అవసరమైన వారిని సిద్దిపేటలోని ఆధ్య నేత్ర వైద్యశాలకు తరలించారు. ప్రముఖ కంటి వైద్య నిపుణుడు బాలకిషన్ మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానమని, మనిషి శరీరంలోని అన్ని అవయవాల కన్నా కళ్ళు చాలా ముఖ్యమైనవి అయినందున వాటిని చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని చెప్పారు. కంటి సమస్యలు ఎదురైనప్పుడు తక్షణమే వైద్యున్ని సంప్రదించాలని సూచించారు.ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు కంటి అద్దాలను గానీ, హెల్మెట్ గానీ ధరించి దుమ్ము, ధూళి నుండి కళ్లను కాపాడుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. కళ్ళను ఎలా రక్షించుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు బాలకిషన్, మాధవి తదితర వైద్య బృందాన్ని పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు.



## ఏదులలో ‘రైతు నేస్తం’

**రేవల్లి, అక్టోబర్ 23 (జనంసాక్షి)**
ఏదుల మండల కేంద్రంలోని రైతు వేదిక నందు వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమం పై శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐకేపీ వీఓఏలు, పిఏసిఎస్ సిబ్బంది కి మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులను చైతన్య పరుస్తూ రైతులు ధాన్యాన్ని శుద్ధిపరచుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల తాసిల్దార్ మల్లికార్జున్, ఎంపీడీవో రఘు రాములు, మండల వ్యవసాయ అధికారి పాషమోని రమేష్, ఏపిఎం విష్ణు చారి , ఏఈవోలు ఫెరోజ్, శ్రీవిద్య వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ఆర్థికసాయం

- అండగా నిలిచిన స్నేహితులు



**రేవల్లి, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ మండల కేంద్రానికి చెందిన వార్ల కృష్ణ తండ్రి బాలస్వామి, వయసు 48 సంవత్సరా లు, అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కర్రోళ్ళ స్వప్న భాస్కర్ తక్షణమే స్పంది ంచి బాధితుడి కుమారుడు అశోక్‌కు 5,000/- ఆర్థిక సహాయం అందజే శారు. అలాగే బొల్లెద్దుల బాలరాజు 2000/-, పొడువు శ్రీనివాసులు 2000/- , యం. కాశీనాథ్ 1000/-, మన్యం నాయక్ 1000/- అందజేశారు. గాజుల శ్రీను, రాఘవులు, గాజుల శేఖర్, కటికే బుడ్డు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యపై పట్టు సాధించాలి

- ఎచ్ ఎం.భారతి

**నారాయణపేట ప్రతినిధి అక్టోబర్ 23 (జనంసాక్షి):**
విద్యార్థులు సాంకేతిక విద్యపై పట్టు సాధించాలని నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాల ఎచ్ ఎం.భారతి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ పాఠశాలలో ఏ బుక్ ఆన్ డిజిటల్ లార్నింగ్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఏ బుక్‌ఆన్ డిజిటల్ లర్నింగ్ పుస్తకాలు ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పుస్తకాలలో డాటా సైన్స్ ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ థింకింగ్ మరియు డిజిటల్ సిటిజన్షిప్ అనే అంశాలు ఉన్నాయని తెలిపారు. ఆ అంశాలను విద్యార్థులకు తెలియజేసి నచో నేటి సమాజంలో శాస్త్ర రంగంలో అభివృద్ధి చెందుతారని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ మంగళ మధుసూదన్ హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్ ప్రతాప్ నరసింహ నిర్మలా శశిరేఖ శిరీష శ్రీదేవి పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి చేయూత

- ఆర్థిక సహాయం అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి



**నంగునూరు అక్టోబర్ 23 (జనం సాక్షి)**
నంగునూర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన పెంబర్తి కొమురవ్వ అనారోగ్యంతో మృతి చెందగా, నలుగురు కుమార్తెలతో ఆ కుటుంబం కష్టాల్లో ఉన్న విష యం గ్రామస్థులు తెలపగా వెంటనే వంగ రాజేశ్వర్ రెడ్డి స్పందించి ఆ కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం పంపించారు. కష్టకాలంలో నిరుపేదలకు చేయూతనిచ్చే వంగ రాజేశ్వర్ రెడ్డి గారికి యాదవ సంఘం తరుపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్ద గొల్ల గుండెల్లి యాదయ్య, గుండెల్లి పెద్దాపురం, బండి మల్లేశం, బల్ధ మల్లేశం, కాయిత కృష్ణ మూర్తి,పెంబర్తి శంకరయ్య,కోడెల రమేష్,చెరువు సత్యనారాయణ, ఉడుత నవీన్,గుండెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కర్రోళ్ల స్వప్న భాస్కర్

- మరోసారి సేవా దృక్పథాన్ని చాటుకున్న కర్రోళ్ల స్వప్న భాస్కర్

**రేవల్లి, అక్టోబర్ 23 (జనంసాక్షి)**
గోపాల్ పేట మండల కేంద్రానికి చెందిన కర్రోళ్ల స్వప్న భాస్కర్ మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. మండల కేంద్రంలోనీ పోలీస్ స్టేషన్ లో అదేవిధంగా, మండలంలోని శ్రీశ్రీశ్రీ కోదండరామస్వామి ఆలయ ముఖ ద్వారానికి తన సొంత నిధులతో లైట్లు వేయించారు. గతంలో కూడా మండల కేంద్రంలోని కొన్ని కాలనీలకు తన సొంత నిధులతో విద్యుత్ వైరింగ్, లైట్లు వేయించి తన సేవా దృక్పథాని చాటుకున్న విషయం అందరికీ తెలిసినదే. ఈ కార్యక్రమంలో గోపాలపేట మండల ఏఎస్ఐ రమామణి, హెడ్ కానిస్టేబుల్ రాజు, కానిస్టేబుల్ రామకృష్ణ, ఓంకారం, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కళకారులను పటించుకొని ప్రభుత్వం

- ప్రజానాట్య మండలి



**చిలప్ చేడ్,23అక్టోబర్ జనంసాక్షి :** కళకారులను ప్రభుత్వం ఏమాత్రం పటించుకోవడం లేదని ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు బి. శేకర్ అన్నారు. చిలప్ చేడ్ మండల కేంద్రంలో జరిగిన ప్రజానాట్యమండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళకారులకు గుర్తింపు కార్డు, బస్ పాస్, 50 సంవత్సరాలు నిండిన కళకారులకు 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిలప్ చేడ్ మండలంలో ప్రజా నాట్యమండలి నూతన కమిట్టి ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా ప్రశాంత్, కార్యదర్శిగా దతు ప్రజానాట్య మండలి కమిటీ సభ్యులు కే.వెంకటేశం, నర్సింలు, కిరణ్ రాజు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోవుకు ప్రాణం పోసిన వెటర్నరీ సిబ్బంది

**ఆవులను నిర్లక్ష్యం చేస్తే యజమానులపై ఫిర్యాదు చేస్తాం : విహెచ్‌పి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23(జనం సాక్షి):** ప్రాణాపాయ స్థితి లో ఉన్న ఆవుకు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ గోరక్ష సభ్యులు సిబ్బంది సహకా రంతో ప్రాణం పోశారు. జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ సమీ పంలో ఓ ఆవు బిడ్డకు జన్మనిచ్చింది. ఇదే సమయంలో కడుపులో నుంచి గర్భసంచి కిందపడిపోయి ప్రాణాపా స్థితిలో కొట్టుమిట్టాడుతూ కనిపించింది. గమనించిన విశ్వహిందూ పరిషత్ బజ రంగ్దళ్ గోరక్ష సభ్యులు నారాయణపేట వెటర్నరీ అధికారు లకు సమాచారం చేరవేశారు. వెంటనే సంచార పశు వైద్య వాహనం వెటర్నరీ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సుమారు రెండు గంటల పాటు చికిత్సలు చేశారు. కడుపులో నుంచి బయటపడిన ఆవు గర్భ సంచిని తిరిగి కడుపులోకి చేర్చారు. అక్కడనే సెలైన్ పెట్టి ఆవుకి ప్రాణం పోశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడు తూ ఎవరైనా ఆవులను యజ మానులు రోడ్లపై వదిలేస్తే అట్టి ఆవులను విశ్వ హిందూ పరిష త్ స్వాధీనం చేసుకొని ఆవుల యజమానులపై ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆవులు ప్రాణా పాయస్థితికి చేరినప్పటికీ స్పందించకపోతే ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు.

కాగ ఆవుకు ప్రాణం పోసిన వెటర్నరీ సిబ్బంది చంద్రశేఖర్, ఉమేష్, శివ, భీమ్ రెడ్డి లను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరిం చారు. కన్న శివకుమార్, డాక్టర్ మదన్మోహన్ రెడ్డి, వడ్ల శ్రావణ్, మిస్కిన్ సందీప్, మిర్చి వెంకటయ్య,నరేష్, సతీష్ అనిల్,చక్రి, శివ, అరవింద్, నగేష్,తిరుపతి, నాని, మద్దూరు సవీన్, డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా ఎస్పీ డి. జానకి**




**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 23 (జనం సాక్షి):** పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశించారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆధ్వర్యంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో క్రైమ్ కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల స్థితి, యాక్సిడెంట్స్, మహిళలు, బాలలపై నేరాలు, సైబర్ నేరాలు, అలాగే సామాజిక మాధ్యమాల ద్వారా జరుగుతున్న మోసపూరిత చర్యలు వంటి అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, క్రైమ్‌కు సంబంధించిన అన్ని వివరాలను %జఙుఛీ% ఆన్లైన్ సిస్టమ్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచి న్యాయస్థానాల్లో దోషులు శిక్షపడేలా బలమైన సాక్ష్యాధారాలు సేకరించాలని, మహిళలు, బాలల రక్షణ, సైబర్ నేరాల నిరోధం, మత్తు పదార్థాల నియంత్రణ అంశాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదనంగా, ఎస్పీ ప్రతి పోలీస్ అధికారి తమ పరిధిలో ప్రజలతో సమన్వయంగా పని చేయాలని, ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పహారా విధులు, నైట్ మొబైల్ ప్యాట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని, సీసీ కెమెరా వ్యవస్థను సమర్థంగా ఉపయోగించి నేరాలను అరికట్టాలని, పోలీస్ ఇమేజ్‌ను మెరుగుపరచే విధంగా పౌర సేవా కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ అన్ని డిఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్ వారెంట్లు, కేసులు, ఆర్థిక నేరాలు, తదితర కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి వారానికి ఫలితాలను సమీక్షకు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, జడ్చర్ల ఇన్స్పెక్టర్ కమలాకర్, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, భూత్పూర్ సీఐ రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, వుమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ మగ్దూమ్ అలీ, అన్ని ఎస్‌హెచ్‌ఓలు, ఐటీ సెల్ ఇంచార్జ్ రాఘవేందర్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- తహసీల్దార్ శ్రీనివాస్**

**కృష్ణ, అక్టోబర్ 23 (జనం సాక్షి):** ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలను మండలంలోని గుడెబల్లూర్, మురారి దొడ్డి,ముడుమాల్ గ్రామాలలో తాసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో విజయలక్ష్మి,ఏవో సుదర్శన్ గౌడ్,ఆర్ ఐ శ్రీనివాస్, ఏపీఎం బస్వరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని రైతులు లబ్ధిపొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి, రాకేష్, ప్రతాప్, మద్దూర్ వెంకటేష్, వాకిటి చిరంజీవి,ఏఈఓ లు, వివో ఏలు పంచాయతీ సెక్రటరీలు, జి పి ఓ లు, రైతులు,మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు పాల్గొన్నారు. తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. ఏ గ్రేడ్ రకానికి 2389 రూపాయలు, కామన్ గ్రేడ్ కు 2,369 రూపాయలు క్వింటాలుకు ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా సన్న రకాలకు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ కూడా ప్రభుత్వం వెంటనే చెల్లించడం జరుగుతుందని తెలిపారు.

# చేర్యాల పట్టణంలో భారీ వర్షం..



**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 23 :** చేర్యాల పట్టణంతో పాటు పలు గ్రామాల్లో ఒక్కసారిగా గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ వేడిమితో అల్లాడిన ప్రజలకు సాయంత్రం ఒక్కసారిగా కురిసిన వర్షంతో ఊరట లభించింది. రాబోయే నాలుగు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# డిగ్రీ ఎగ్జామినేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి




**మక్తల్, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మక్తల్ శాఖ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో డిగ్రీ ఎగ్జామినేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, ఎగ్జామినేషన్ కంట్రోలర్ లకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు మాట్లాడుతూ మక్తల్ పట్టణంలో ప్రైవేట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నప్పటికీ ఎగ్జామినేషన్‌కు మాత్రమే నారాయణపేట సెంటర్ ఉండడంతో విద్యార్థులు దుర ప్రయాణం చేసి రాయల్సివస్తుంది. ఈ విషయంపై గతంలో కూడా వినతి అందచేయడం జరిగిందని వైస్ ఛాన్సలర్ దృష్టి కి తీసుకువెళ్లారు. అయితే మక్తల్ పరిసర గ్రామాలా నుండి వచ్చే విద్యార్థులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారు. క్రిష్ణ, కున్ని, చెంగుట, అనుగొండ తదితర గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు సాయంత్రం బస్సు కూడా లేక పోవడంతో వారి గ్రామాలకు వెళ్ళడానికి తీవ్రంగా సమస్యలను ఎదుర్కొంటున్నారు. వారు సానుకూలంగా స్పందించి మక్తల్ లో డిగ్రీ ఎగ్జామినేషన్ సెంటర్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తాం అన్ని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ, క్రిష్ణ, రవి తేజ, వినయ్ కుమార్, భారత్, ప్రశాంత్, అనిల్, సందీప్, భాను తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎం గౌరీ శంకర్ 'ఉత్తమ ప్రతిభ'



**చిలప్ చేడ్,23అక్టోబర్ జనంసాక్షి :** మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి పోషణ మాసం సంబరాల లో భాగంగా జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉత్తమ ఉద్యోగులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చిలప్ చేడ్ మండలానికి చెందిన ఐకెపి సెర్ప్ డిపార్ట్మెంట్ నుండి ఏపిఎం మార్గం.గౌరీ శంకర్‌ను ఉత్తమ ప్రతిభా పురస్కారం కింద కలెక్టర్ రాహుల్ రాజ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఏపీఎం గౌరీ శంకర్ మాట్లాడుతూ పోషణ మాసం జిల్లా కార్యక్రమాల్లో తనకు ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకు మన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ అవార్డుతో తనపై ఇంకా బాధ్యత పెరిగిందని అవార్డుకు ప్రతిఫలంగా శాఖలో తను చేస్తున్న శాఖలో తగిన గుర్తింపును తీసుకువస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఎల్లయ్య, అడిషనల్ డిఆర్డిఓ.సరస్వతి,డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్.హేమ భార్గవి, ఇతర జిల్లా స్థాయి అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు,అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# భోగ మహేశ్వరం నందు పబ్బతి ఆంజనేయ స్వామి మాలధారణ



**అచ్చంపేట అక్టోబర్ 23 (జనం సాక్షి):** మండల పరిధిలోని శ్రీశైల ఉత్తర ద్వారంగా పిలవబడి శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానం ఆలయము భోగ మహేశ్వరం నందు గల ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి మాల ధారణ కార్యక్రమం జయరాం గురుస్వామి ద్వారా మాలాధారణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి పూజా కార్యక్రమంలో ప్రారంభించి స్వామి మాలాధారణ కార్యక్రమ ప్రారంభిం చడం జరిగింది. నల్గొండ జిల్లా సూర్యాపేట జిల్లా రంగారెడ్డి జిల్లా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా దేవరకొండ మిర్యాలగూడ మల్లేపల్లి సాగర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ఆంజనేయ స్వాములు మాల ధారణ గావించారు. ఈ మాలధారణ సందర్భంగా కొండపైన స్వాములు ఉమామహేశ్వర స్వామిని దర్శించుకొని తదుపరి భిక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈరోజు మాలాధారణ సందర్భంగా ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచినీటి సమస్య గాని వెలుతురు గాని స్నానాల దగ్గర గాని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు దగ్గర ఉండి చైర్మన్ బీరం మాధవరెడ్డి ఈవో శ్రీనివాసరావులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు అర్చకులు మాల ధారణ భక్తులు పాల్గొన్నారు.

# దళారుల ప్రమేయం లేకుండా పేదలకు ప్రభుత్వ పథకాలు

లేదని, ప్రతి పేదవాడికి సొంతింటి కళ నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుం దని ఆయన హామీ ఇచ్చారు. మొదటి ఫేజ్ లో మహబూబ్ నగర్ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, రెండవ ఫేజ్ లో సైతం 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, డబుల్ బెడ్రూం ఇండ్లు రాని లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా డ్రా ద్వారా డబుల్ బెడ్రూం ఇండ్లు పొందిన లబ్దిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవ ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, శిక్షణ కలెక్టర్ క్రిస్టినా ఇవాంజిలీన్, హౌసింగ్ పిడి వైద్యం భాస్కర్, ఆర్డీఓ నవీన్, మహబూబ్ నగర్ గ్రామీణ మండల తహశీల్దార్ బి.శ్రీని వాసులు, ఎంపిడిఓ కరుణశ్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాంచంద్రయ్య, పండరయ్య, గోవింద్ యాదవ్, భాస్కర్ రెడ్డి, మైబు, తుప్పలి ఆంజనేయులు, భాస్కర్, నరేష్, రవిందర్, జి.ఆంజనేయులు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



## పండ్ల తోటలను పరిశీలించిన పిడి

**మల్దకల్ అక్టోబర్ 23 (జనంసాక్షి)**
మండలం పెద్దొడ్డి గ్రామాన్ని గురువారండిఆర్ డిఏ పిడి నర్సింగ్ రావు సందర్శించారు. లేబర్ బడ్జెట్ 132750 పనిదినాలుఉండగా 95858 మాత్రమే పూర్తి చేశారని,ఇంకా 36892 పని దినాలు వచ్చే మార్చి వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకెవైసీ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ చేయించుకోవాలి, మూడు రోజులలో పూర్తి చేయగలరని, పనుల జాతరలో ఉన్న పనులు కూడా మార్చి వరకు పూర్తి చేయాలన్నారు. 2025-26కు సంబంధించిన గ్రామసభలు పూర్తి చేయాలని ఆదేశించారు. పండ్లు తోటలను,పశువుల పాకను పరిశీలించారు. ఈయన వెంట ఏపిఓసుజాత,ఈసీనాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్ లుహుమెర సుల్తానా,ప్రమీల,నరేష్ ,ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడమే లక్ష్యం

**- మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి, వంగ సంతోష్ రెడ్డి**



**ఉర్కొండ అక్టోబర్ 23, (జనం సాక్షి)**
ఎవరు ఆపదలో ఉన్న ఆదుకోవడమే మా లక్ష్యం అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఊర్కొండ మండల కేంద్రానికి చెందిన గడ్డం మహేందర్ వారం రోజుల క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి ఐదువేల చొప్పున 10,000/-రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కంఠం విజయుడు, శివకుమార్, బండారి అశోక్, పోలే ప్రసాద్, పోలే బాలయ్య, పోలే లక్ష్మయ్య, అకుల పర్వ, ప్రసన్న కుమార్, శేఖర్ పోలే, దార రమేష్, నాగయ్య, ఆశీర్వాదం, యాదగిరి గడ్డం, బండి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల ఉత్తమ ఎంఈఓగా రచ్చ కిష్టయ్య

**చేర్యాల అక్టోబర్ 23 (జనంసాక్షి) :** చేర్యాల ఎంఈఓగా విధులు నిర్వహిస్తున్న రచ్చకిష్టయ్య ఉత్తమ ఎంఈఓ అవార్డు అందుకున్నారు. కలెక్టర్ కార్యాలయం లోని డీఈవో శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు జ్ఞాపికను అందుకున్న సందర్భంగా గురువారం చేర్యాల మండల కేంద్రంలోని స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ కిష్టయ్యను జిల్లా సీసీఓల సంఘం అధ్యక్షులు రమణ, జనరల్ సెక్రెటరీ ముస్త్యాల మధుకర్, సీనియర్ జర్నలిస్టు తౌట పశుపత్ లు శాలువాతో సత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.



వీపనగండ్ల ప్రీమియర్ లీగ్ సీజన్ - 5

## క్రికెట్ విజేత పవర్ హీటర్స్ జట్టు

**వీపనగండ్ల అక్టోబర్ 24 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలో గంగమ్మ జాతర సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న వీపనగండ్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ సీజన్ 5 టోర్నమెంట్ విజేతగా ఈ సంవత్సరం పవర్ హీటర్స్ విజేతగా నిలిచారు. బుధవారం సాయంత్రం విజేతగా నిలిచిన పవర్ హీటర్స్ జట్టుకు 25 వేల నగదు,షీల్డ్ అందుకున్నారు. ద్వితీయ బహుమతి వారియర్స్ జట్టు 15వేల రూపాయల నగదుతో పాటు షీల్డ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి, భరత్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్, కిట్టు,రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య విజేతలకు బహుమతులు అందజేశారు. గత మూడు రోజులుగా క్రీడలు నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా సహకరించిన గ్రామ ప్రజలకు క్రీడాకారులకు నిర్వహణ కమిటీ సభ్యులు రాఘవేంద్రారెడ్డి, రవీందర్ దాస్,గోపి,చాపల సాయిబాబు, బాబు,





మిద్దె శ్రీను, సమీర్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రథమ, ద్వితీయ విజేతలకు నగదు ఇచ్చి ప్రోత్సహించిన దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## తనిఖీల కోసం ఉపాధ్యాయులను వాడడం సరికాదు

**బడుల తనిఖీలతో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం**
**ప్రీ ప్రైమరీలను వెంటనే ప్రారంభించాలి**
**పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందించండ**
**డీఈవోకు వివరించిన టిటియు నాయకులు**

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 23(జనం సాక్షి) :** పాఠశాలల తనిఖీ కోసం ఉపాధ్యాయులను వాడడం సరైనది కాదని టిటియు సంగం జిల్లా అధ్యక్షులు పి. ప్రసాద్ పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థుల సమస్యలపై గురువారం సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లతో టిటియు జిల్లా నాయకులు సమావేశమయ్యారు. పాఠశాలల తనిఖీ కోసం ఉపాధ్యాయులను నియమిస్తే విద్యావ్యవస్థ అస్తవ్యస్తం అవుతుం దని డీఈఓకు వివరించారు. అనంతరం టిటియు జిల్లా అధ్యక్షులు పి. ప్రసాద్, ప్రధానకార్యదర్శి శెట్టి రవికుమార్‌లు మాట్లాడుతూ.. విద్యాశాఖ పాఠశాలల తనిఖీ కోసం ఉపాధ్యాయులను నియమించడం సరికాదన్నారు. ఇప్పటికే ఉపాధ్యాయుల కొరతతో పాఠశాలల విద్య వ్యవస్థ కుంటుపడిం దన్నారు. ప్రస్తుతం బదుల తనిఖీ కోసం జిల్లాలోని 16,474 ప్రాథమిక పాఠశాలల నుండి 504 ఉపాధ్యాయులను, 3,100 యుపిఎస్ పాఠశాలల నుండి 105 ఉపాధ్యాయులను, 4,672 హైస్కూల్ ల నుండి 864 టీచర్లను తనిఖీల కోసం పంపించడం జరుగుతుందని తెలిపారు. 3 నెలల్లో 150 పాఠశాలలు తనిఖీ చేయాలని ఆదేశాలు ఇస్తే ఆ పాఠశాలల్లో బోధనకు ఆటంకం కలిగి విద్యార్థులకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బోధనను ఆపి పాఠశాలల తనిఖీ కోసం ఉపాధ్యాయులను వాడకూడదని సూచించినట్లు వారు తెలిపారు.



**ప్రీ ప్రైమరీలను ప్రారంభించాలి :** సంగారెడ్డి జిల్లాలో 59 స్కూళ్లలో ప్రీ-ప్రైమరీ విభాగాల నిర్వహణ కోసం ఇంస్ట్రక్టర్, ఆయాల ఎంపిక జాబితాను విడుదల చేసి, వెంటనే ప్రీ ప్రైమరీ సెక్షన్ లను ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు.

**పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల వరకు స్నాక్స్ అందించండి**
పదవ తరగతి విద్యార్థులకు కేవలం 100 రోజులకే కాకుండా ప్రత్యేక తరగతులు ప్రారంభించిన నాటి నుండి, పరీక్షల వరకు స్నాక్స్ అందిం చాలని టిటియు జిల్లా అధ్యక్షులు ప్రసాద్ సూచించారు. పార్టు -2 ఎంటి బుక్స్ ఇంకా కొన్ని మండలాల్లో పూర్తిగా సరపర చెయ్యలేరని మిగతా వాటిని కూడ పూర్తిగా సరఫరా చేసేవిదంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 23 జనంసాక్షి**
వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామానికి చెందిన జెనిల సాయిబాబా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో తమకు మెరుగైన వైద్య చికిత్స చేయించుకునేం దుకు ఆర్థిక స్తోమత సరిపోవడం లేదంటూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ని తమకు ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ప్రత్యేక శ్రద్ధ వహించి రూ. 2లక్షల, 50 వేల, రూపాయల ఎల్ వోసిని మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ ఓసినీ గురువారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హైదరాబాద్ మాదాపూర్‌లో గల తన కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపత్కాలంలో తమకు ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.



# విద్యార్థులకు మనో ధైర్యాన్ని నింపడం కూడా బాధ్యతే

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 23 జనంసాక్షి**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, ఇతర మరమ్మతుల కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని పనులను వేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, ఇతర మరమ్మతుల కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని పనులను వేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది చివరి కల్లా అన్ని జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించిన రిపేర్ పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ రావడానికి ముందే పనులను ప్రారంభించుకోవాలని సూచించారు. అదేవిధంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు మనో ధైర్యాన్ని




నింపడం కూడా మన బాధ్యత అని, అప్పుడప్పుడు విద్యార్థులతో ఇంటరాక్షన్ అయ్యి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని గుర్తుజేశారు. చిన్న చిన్న విషయాలకు విద్యార్థులకు కృంగిపోకుండా వారిలో కమ్యూనికేషన్ స్కిల్స్, కాన్ఫిడెన్స్ పెంపొందించాలన్నారు. కేవలం పాఠాలే కాకుండా మానసిక ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించడం కూడా కీలకమని గుర్తు చేశారు. అపార్ ఐడి జనరేషన్ విషయంలో కూడా వేగం పెంచాలని కలెక్టర్ ప్రిన్సిపల్స్ కి ఆదేశించారు. డ్రాప్ అవుట్స్ విషయంలో కూడా ఫాలోఅప్ చేసి విద్యార్థులు కళాశాలలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక జిల్లాలో ఇంటర్ బోర్డు పరీక్షల్లో ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించే విధంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఐఈఓ అంజయ్య, డీఈఓ అబ్దుల్ ఘని, డిఎంహెచ్ఓ శ్రీనివాసులు, ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

## మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, అక్టోబర్ 23 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో స్పష్టమైన పురోగతి సాధించేందుకు వార్డ్ ఆఫీసర్‌లు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన వారు తప్పకుండా ఇల్లు నిర్మించుకునే విధంగా అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి సూచించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం కార్యాలయ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు తప్పకుండా ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రతి వార్డు



ఆఫీసర్ కృషి చేయాలని, తక్కువ ఇంటి స్థలం ఉన్నవారు ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం వెసలు బాటు కల్పించిందని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో ఇంటి టాక్స్ బకాయిలు లేకుండా వార్డు ఆఫీసర్లు తగు చర్యలు తీసుకోవాలని, అలాగే పట్టణంలో షాపుల యజమానుల నుంచి ట్రేడ్ లైసెన్సులు తీసుకునే విధంగా కృషి చేయాలని, ముఖ్యంగా మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు జరగకుండా వార్డుల్లో ప్రతిరోజు బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు గమనిస్తూ ఉండాలని, మున్సిపాలిటీ పరిధిలో ఇండ్లను రివిజన్ చేయాలని బిల్ కలెక్టర్లకు సూచించారు. మున్సిపల్ మేనేజర్ లక్ష్మన్న, ఆర్ఐ ప్రవీణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం

## - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య

**జడ్చర్ల, అక్టోబర్ 23 (జనంసాక్షి):**

ఈ నెల 26, 27 తేదీలలో జరిగే తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేద్దామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య పిలుపునిచ్చారు. జడ్చర్ల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గురువారం ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభల గోడపత్రికను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా తెలుగు సత్తయ్య మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికై ఈనెల 26, 27 తేదీలలో నిర్వహించే మహా సభలలో ప్రతి ఒక్క ఆశ కార్యకర్త హాజరై విజయ వంతం చేయాలన్నారు. ఆశా వర్కర్స్ ల సమస్య లను పరిష్కరించేందుకు కృషి చేయాలని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మనుప్రియకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సరోజ, షబానా, శ్రీదేవి, వసంత, గౌసియా, శ్యామల, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.





# కొవ్వొత్తుల ర్యాలీ

**నాగర్ కర్నూల్, అక్టోబర్ 23(జనంసాక్షి):**

పోలీస్ అమరవీరుల దినోత్సవం గుర్తుగా నాగర్ కర్నూల్ జిల్లా టౌన్‌లో జిల్లా పోలీస్ ఆఫీసర్ తోటి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు తో పాటు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన పోలీస్ ఆఫీసర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.





# ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి

**భూత్పూర్ అక్టోబర్ 23 (జనంసాక్షి) :** ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అండగా ఉన్నాయని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు సంబంధించి 35 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేర్యాల విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ



**చేర్యాల అక్టోబర్ 23 (జనంసాక్షి) :**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేర్యాల విద్యార్థులకు రూ. 3000 విలువ గల బిస్కెట్ లను లయన్స్ క్లబ్ ఆఫ్ సిద్ధిపేట (ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ - 320డీ) వారు అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రణీత లయన్స్ క్లబ్ ఆఫ్ సిద్ధిపేట అధ్యక్షులు వినోద్ కుమార్ మోదాని, కార్యదర్శి వీరబత్తిని సత్యనారాయణ, కోశాధికారి చికోటి చంద్రశేఖర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిస్కెట్స్ దాత అయిన దాసరి పల్లా జోజి, అధ్యాపకులు పోలోజు ప్రభాకర్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధి హామీ పనుల నిర్వహణపై గ్రామసభ

**న్యాల్ కల్, అక్టోబర్ 23, (జనం సాక్షి) :**

జాతీయ ఉపాధి హామీ పథకం 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టనున్న పలు పనుల నిర్వహణపై గ్రామసభను ఏర్పాటు చేశారు. గురువారం మండ లంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో పనుల నిర్వహణపై చర్చించారు. ఏపీఓ రంగారావు, ఏఈఓ హీనా రాథోడ్, గ్రామ పంచాయతీ అధికారి, ఉపాధి హామీ క్షేత్రస్థాయి, సాంకేతిక అధికారులు, ఉపాధి కూలీలు, తదితరులతో గ్రామసభను ఏర్పాటు చేసి చర్చించారు. ఉపాధి హామీ పథకంలో వ్యక్తిగత పనులు, మేక, కోళ్ల షెడ్ల ఏర్పాట్లు, హరితహారం, ఉద్యానవనం, తదితర పనుల నిర్వహణపై చర్చించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన అధికార, విపక్ష పార్టీ శ్రేణులు, రైతులు, రైతు కూలీలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.





# ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు

**హత్నూర, అక్టోబర్ 23 (జనం సాక్షి)**
మండల కేంద్రమైన హత్నూర నుండి దౌల్తాబాద్ వెళ్ళే ప్రధాన రహదారిపై అడుగడుగునా గుంతలేర్పడి ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు ధ్వంసమై అడుగు లోతుల్లో గుంతలు కావడంతో పాటు కల్వర్టులు కుంగిపోయాయి. ఆ రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు ప్రమాదాలకు గురి కావడమే కాకుండా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి. స్పందించిన స్థానిక ఎస్ఐ శ్రీధర్ రెడ్డి గురువారం ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేయించి తన సేవాదృకృథాన్ని చాటుకున్నారు. గుంతలతో ప్రమాదకరంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం వహించిన రోడ్లు భవనాల శాఖ అధికారుల తీరుపై ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు సేవా దృకృథంతో రోడ్డుకు మరమ్మతులు చేయించిన ఎస్ఐ శ్రీధర్ రెడ్డికి పలువురు అభినందనలు తెలియజేశారు.

# అధిక వర్షాలతో పత్తి రైతులు కుదేల్

**- క్వింటాల్ పత్తి12000కి కొనుగోలు చేయాలి - సీపీఎం డిమాండ్**



**బెజ్జంకి,అక్టోబర్ 23,(జనం సాక్షి):**
మండల కేంద్రంలో గురువారం సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యధికంగా కురిసిన వర్షాలతో పత్తి రైతులు పెట్టుబడి ఖర్చులు అధికంగా అయ్యాయి అని, దిగుబడి ఎకరాకు ఆరు నుంచి ఏడు క్వింటాళ్లు వచ్చే పరిస్థితి లేదని పత్తి రైతులు జీవితాలు కుదేలు అవుతున్నాయని అన్నారు. రైతులు అరకొరగా వచ్చినా పత్తి పంటను క్వింటాలుకు 12000 ధర కేటాయించాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. పత్తి సాగు చేసిన రైతులు అధిక వర్షాలు, వరదలు వలన కాత, పూత దెబ్బతిన్నది అని, ఎకరానికి 15 క్వింటాల్ రావాల్సిన దిగుబడి 6 నుండి 7 క్వింటాల్ కూడా రానీ పరిస్థితి ఉన్నది అని అన్నారు. రైతుకి పెద్ద ఎత్తున కూలీల భారం కూడా ఎక్కువ అయింది అని, రైతులు తీవ్ర అందోళనలో ఉన్నారు అని, రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టీచుకోవడం లేదు అని, రైతుకి కనిస మద్దతు ధర కూడా అందిం చడంలో విఫలం అయిందని అన్నారు. ప్రభు త్వం వెంటనే స్పందించి పత్తి రైతులకు మద్దత్తు ధర అందిచ్చి ఆదుకోవాలి అని అన్నారు. సీసీఐ ద్వారా కొనుగోలు ఇప్పటి వరకు ప్రారంభించలేదు అని, ప్రైవేట్ మిల్లులు పెద్ద ఎత్తున రైతులకి ద్రోహం చేస్తున్నాయి అని, క్వింటాలు పత్తికి కేవలం 4 వేలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. రైతులకు అధిక ఖర్చులు, వచ్చిన దిగుడని దృష్టిలో పెట్టుకొని సీసీఐ ద్వారా పత్తి కి 12000 రూపాయలా ధర నిర్ణయిం చి వెంటేనే కొనుగోలు ప్రారంభించాలని సీపీఎం పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బొమ్మిడి సాయికృష్ణ,సంగ ఎల్లయ్య, బోనగిరి లింగం పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు ప్రభుత్వ సేవలను తెలుసుకోవాలి

**- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**



**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 23 (జనం సాక్షి)**
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ స్టాల్స్ సందర్శినకు వచ్చిన ఎంఎఎల్‌డి డిగ్రీ కళాశాల విద్యార్థు లతో జిల్లా ఎస్పీ స్వయంగా ఇంటరాక్ట్ అయ్యారు. విద్యార్థులు విద్యాతో పాటు పోలీస్, ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు అందిస్తున్నా సేవలను తెలు సుకొని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు విద్యార్థులకు సూచిం చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన షి టీమ్, సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల నివారణ యూనిట్, భరోసా, ఆయుధ ప్రదర్శన, డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోసల్ టీమ్, ట్రాఫిక్ స్టాల్స్ సందర్శనకు వచ్చిన ఎంఎఎల్‌డి డిగ్రీ కళాశాల విద్యార్థులతో సందర్శన అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం లోని గ్రీవెన్స్ హల్‌లో జిల్లా ఎస్పీ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలని అన్నారు. గతంలో సైబర్ నేరాలు, మహిళలపై ఈవ్ టీజింగ్ జరిగేవి కాదని కాలానుగుణంగా నేర ప్రవృత్తి మారుతుందని ప్రజలు కూడా వాటి పై అవహగన పెంచుకొని జాగ్రత్త ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, విద్యార్థినిలు ముందుకూ రావా ల్సిన అవసరం ఉందని వారి కోసం ప్రభుత్వం,పోలీస్ శాఖ అందిస్తున్నా షిటీమ్, భరోసా, సఖి సెంటర్ సేవలను తెలుసుకొని, అత్యవసర సమయాల్లో డయల్ 100, టీం నం 8712670312 కు కాల్ చేసి పోలీస్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని ఫంక్షన్నింగ్ ఏవిధంగా ఉంటుందో తెలుసుకో వాల్సిన అవసరం ఉందని అందు కోసం స్టాల్స్ ను ఏర్పాటు చేసిన మూడు రోజుల పాటు విద్యార్థులకు అవగహన కల్పించడం జరుగుతుందని తెలి పారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మీ కుటుంబాలలో, గ్రామా లలో డ్రగ్స్ కు సంబంధిం చిన సమాచారాన్ని, చట్ట వ్యతిరేకంగా జరిగే కార్యకలాపాల సమాచారాన్ని విద్యార్థులు తప్పకుండా పోలీస్ వారికి తెలియజేయాలని కోరారు. సైబర్ నేరాలు కొత్త కొత్త పోకడలతో జరుగుతున్నాయని మీ కుటుంబాలలో ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930 హెల్ప్ నెంబర్‌కు 24 గంటలలో సమచారం అందించాలని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి తరాల పౌరులు కావున నిత్యం సమాజంలో జరుగుతున్న పరిణామాల ను తెలుసుకోవాలని అందుకు న్యూస్ పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలని, అలాగే ప్రభుత్వ యంత్రాంగం, అధికారుల విధులు ఏమీ, ఎస్పి, కలెక్టరు,మంత్రులు, ముఖ్య మంత్రి అంటే ఏమిటి,వాళ్ల అధికారాలు ఏమిటి అనే అంశాలు తెలుసుకోవాలని ఎస్పి విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల సిఐ శ్రీను, ఎంఎఎల్‌డి కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరానికి అన్యూహ స్పందన

**పోలీసు, కుటుంబ సభ్యులకు నిర్వహించిన హెల్త్ క్యాంప్ విజయవంతం**

**40 సంవత్సరాలు పై బడిన 1155 మందికి వైద్య సేవలు**

**జిల్లా పోలీసుల సంక్షేమానికి మరిన్ని హెల్త్ క్యాంపులు జిల్లా ఎస్పీ పరితోష్**




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 23(జనం సాక్షి) :**
సంగారెడ్డి జిల్లా పోలీసు కుటుంబ సభ్యులకు నిర్వహించిన హెల్త్ క్యాంప్‌కు అన్యూహ స్పందన లభించింది. ఈనెల 22, 23 రెండు రోజులపాటు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల పిఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా పోలీసు శాఖ, ఐ. యం.ఎ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో కాంప్రిహెన్సివ్ హెల్త్ క్యాంప్ (సమగ్ర ఆరోగ్య శిబిరం)ను నిర్వహించారు. సమగ్ర ఆరోగ్య శిబిరం ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ నిత్యం ఏదో ఒకరకమైన విధులల్లో నిమగ్న మయ్యే పోలీసులకు సమయానికి భోజనం మరియు విశ్రాంతి లేకపోవడం శారీరక-మానసిక భారం వంటి సమస్యలు సిబ్బంది ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ అత్యంత ముఖ్యమని జిల్లా పోలీసు శాఖ మరియు ఐ.యం.ఎ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో కాంప్రిహెన్సివ్ హెల్త్ క్యాంప్ (సమగ్ర ఆరోగ్య శిబిరం)ను నిర్వహించడం జరిగిందని అన్నారు. జిల్లా పోలీసుల సంక్షేమానికై జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ హెల్త్ క్యాంపు ద్వారా 40 సంవత్సరాల వయసు పైబడిన పోలీసులు, వారి కుటుంబ సభ్యులు మొత్తం 1155 మంది ఈ సమగ్ర ఆరోగ్య శిబిరం సేవలను వినియోగించుకోవడం జరిగిందని అన్నారు. ఈ క్యాంపు ద్వారా సిబ్బందికి ప్రత్యేక ఫైల్ మెయింటెన్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. మును ముందు కూడా ఇలాంటి హెల్త్ క్యాంపులను నిర్వహిస్తూ సిబ్బంది సంక్షేమానికి తోడ్పడటం జరుగు తుందని ఎస్పీ అన్నారు. ఇండియన్ మెడికల్ అసో సియేషన్ వైద్యులు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజలకొరకు శ్రమించే, పోలీసులకు సేవలందిం చడానికి మెడికల్ డిపార్ట్మెంట్ ముందుంటుందని, పోలీసులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి పూర్తి స్థాయి సేవలను అందించగలరాని, అలాంటి పోలీసుల ఆరోగ్యం రక్షణకు జిల్లా పోలీసు శాఖతో కలిసి మరిన్ని హెల్త్ క్యాం పులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంగారెడ్డి అధ్యక్షులు కె.కిరణ్ కుమార్ జనరల్ సెక్రెటరీ డా.ఆనంద్, ట్రెసరర్ డా.హరినాథ్, డా.రాజు గౌడ్, డా.శ్రీహరి, పోలీస్ డా. జ్యోతి, ఇతర వైద్యులు, అంబేద్కర్ కాలేజ్ నర్సింగ్ విధ్యార్థులు జిల్లా పోలీసులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# పిహెచ్‌సిల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

**జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్**

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 23 (జనం సాక్షి)**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఇటిక్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయు సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని, ప్రజలకు నాణ్యమైన సత్వర సేవలు అందించాలని ఆదేశించారు. ఓపీ, ఐపి రోగుల వైద్య సేవలు మరింత మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని, వంద శాంతం నార్మల్ డెలివరీలు చేయాలన్నారు.గర్భిణుల ఆంటీనెంటల్ కేర్ నమోదు ఖచ్చితంగా చేయాలని వైద్య సిబ్బం దిని ఆదేశించారు. గర్భిణులకు అవగాహన కల్పించి,అవసరమైన ఐరన్,కాల్షియం టాబ్లెట్లు సమయానికి అందించాలన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న గర్భిణులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గర్భిణీల పల్స్ రేట్ చెకప్, స్కానింగ్ సమయానికి జరిగేలా చూసి,వారు సమయా నికి ప్రాథమిక ఆరోగ్య



కేంద్రాలకు వస్తూ ఉండేలా ప్రోత్సహించాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సేవలను సమర్థవం తంగా వినియోగించాలన్నారు. బేబీ వార్మ్, స్టెరిలైజేషన్ పరికరాలు అందుబాటులో ఉండే లా చూసుకోవాలని సూచించారు. ల్యాబ్ రిపోర్టులు సమయానికి అందజేయాలని,సబ్ సెంటర్లలో వ్యాక్సినేషన్ సమయానికి అందిం చాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో అవసరమైన అన్ని టాబ్లెట్లు ఉండాలని సూచించారు. గ్రామాలలో 30 సంవత్స రాలకు పైబడిన వారిని గుర్తించి వారిలో బి.పి., షుగర్ లాంటి వ్యాధులను గుర్తించి అవసరమైన మందులు అందజే యాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గర్భిణీ స్త్రీలతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారిలో ఒక గర్భిణీ మహిళ మాట్లాడుతూ ఇది నా మూడో ప్రసవం. గత రెండు డెలివరీలు గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగాయి, అక్కడ అన్ని విధాల సౌకర్యాలు లభించాయని తెలిపారు. ప్రస్తుతం కూడా వైద్య సిబ్బంది ప్రతి దశలో మాకు మార్గదర్శకత్వం అందిస్తూ పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు.

**తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

భూ భారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. ఇటిక్యాల మండలంలోని తహసీల్దార్ కార్యాల యాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి భూ భారతి రిజిస్ట్రేషన్ ప్రక్రియను సమగ్రంగా పరిశీలిం చారు. భూ భారతీ రికార్డులు స్పష్టంగా, అప్-టు-డేట్‌గా ఉంచడం, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సేవలను సమయానికి, పారదర్శకంగా అందించాల న్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీర భద్రప్ప, డాక్టర్ అనిరుధ్, రెవిన్యూ, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలపై 27న జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 23 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఈనెల 27న గద్వాల జిల్లా కలెక్టర్ కు పెన్షనర్ల బకాయిల గురించి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందనీ పెన్షనర్ల సంఘం నాయకులు గురువారం విలేకరుల సమావేశంలో



అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని రెగ్యులర్, ఫెన్షనర్లు ఈనెల 27న గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయానికి రావాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. 2024 ఏప్రిల్ నుండి ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు ఇంతవరకు అందలేదనీ, వారి జిపిఎఫ్, జిఐఎస్, గ్రాటివిటీ, ఈయల్స్, మెడికల్ బిల్లులు, పిఆర్సి బకాయిలు ఇతర బిల్లులు ప్రభుత్వం ఇవ్వడం లేదనీ, 2024లో రిటైర్ అయిన 8,972 మందికి 13 వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని ఇంతవరకు చెల్లించకుండా కాలం గడుపుతున్నారనీ, ఉద్యోగ సంఘాలతో గతంలో జరిగిన చర్చల్లో ప్రతి నెల 700 కోట్ల రూపాయలతో పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు ప్రతి నెల బకాయిలకు నిధులు విడుదల చేయడం లేదనీ,రిటైర్ అయిన వారు డబ్బులు రాక అనారోగ్య కారణాల వల్ల చికిత్స చేయించుకోలేక, చనిపోవడం జరుగుతుందనీ ,రిటైర్ అయిన వారి పిల్లల పెళ్లిళ్లు డబ్బులు రానందువల్ల చేయలేక పోతున్నారనీ, ఇండ్లు కట్టుకోవాలన కలలు కలలుగానే మారి, కుటుంబ సభ్యుల చివాట్లతో మానసిక శోభతో మరణిస్తున్నారనీ,వీటికి కారణం ఈ ప్రభుత్వమేనాని, ఈ మరణాలన్నీ ప్రభుత్వం హత్యలుగా భావించి మానవ హక్కుల సంఘం సుమోటోగా స్వీకరించి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా బాధిత పెన్షనర్లందరూ ఈనెల 27న ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయానికి రావాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారి సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో టీజీపీఏ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ బాబు, ప్రధాన కార్యదర్శి శంకర ప్రభాకర్, సభ్యులు ఎండి సుభాన్, రమేష్ బాబులు పాల్గొన్నారు.

# వనపర్తి నుండి వీపనగండ్ల మండల కేంద్రానికి గణేష్ బృందం నడక యాత్ర

**వీపనగండ్ల, అక్టోబర్ 23 (జనం సాక్షి)**

వనపర్తి జిల్లా కేంద్రం నుండి వీపనగండ్ల మండల కేంద్రానికి గణేష్ బృందం కమిటీ ఆధ్వర్యంలో 36 కిలోమీటర్ల నడక యాత్ర నిర్వహించారు. పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నాలుగు గంటల నుండి ప్రారంభిం చిన నడక 9 గంటల వరకు మండల కేంద్రానికి చేరుకున్న తర్వాత కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, భరత్ రెడ్డి, వెంకటేశ్వర్ల రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడక ఆరోగ్యానికి చాలా మంచిదని ప్రచారం చేస్తూ నిర్వహించిన ఈ నడక యాత్ర ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా గుండె జబ్బు లు అందరికీ వస్తున్నాయని ఉదయం 30 నిమిషాల



నడకతో ఆరోగ్యానికి కాపాడుకో వచ్చు అని సలహా ఇచ్చారు. ఆహార నియమ నిబంధ నలు పాటిస్తూ వైద్యుల సలహా మేరకు వ్యాయామం, యోగ దినచర్యలో భాగం చేసుకోవాలని అన్నారు. విశ్రాంత ఉపాధ్యా యుడు నాగేశ్వర్ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ విశ్రాం త పీడీ ఆంజనేయులు, కానిస్టేబుల్ హర్ష వర్ధన్ రెడ్డి, అడ్వకేట్ ఉత్తరయ్య జిల్లా కేంద్రం నుండి మండల కేంద్రం వరకు నడిచిన వారిలో ఉన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షు డు గోదల బీరయ్య యాదవ్, రవీందర్ రెడ్డి, భరత్ రెడ్డి, గోపి, ఫోటో స్టూడియో రఘు తదితరులు వారికి స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించారు.

# తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద గంజాయి పట్టివేత



**తూప్రాన్, అక్టోబర్ 23(జనం సాక్షి):** వాహనంలో అక్రమ గంజాయి తరలిస్తూ పట్టుబడిన సంఘటన తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద చోటుచేసుకుంది. టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా హైదరాబాద్ వెళస్తున్న గంజాయి కలిగిన వాహనం డ్రైవర్ పోలీసులను తప్పించే క్రమంలో వేరే వాహనం కు డికొని కారు బోల్తా పడింది. పోలీసుల నుండి తప్పించే ప్రయత్నంలో ముందు వెళుతున్నా వేరే వాహనన్ని ఢీ కొట్టడంతో కారు బోల్తాపడడంతో అందులో ఉన్న నలుగురికి గాయాలు అయ్యాయి. వెంటనే స్పందించిన పోలీసులు మొత్తం ఐదుగురుని అదుపులోకి తీసుకొని వాహనం తనిఖీ చేయగా వాహనంలో 100 కిలోల వరకు గంజాయి పట్టుపడింది. పట్టుబడిన గంజాయి విలువ రూ.15 లక్షల వరకు ఉంటుందని సమాచారం. గంజాయితో పాటు పట్టుబడిన వ్యక్తులను తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

**అల్లాదుర్గం అక్టోబర్ 23 (జనంసాక్షి)**



పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా గురువారం అల్లాదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శంకర్ కస్తూర్బా గాంధీ విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రిసెప్షన్, దరఖాస్తుల నిర్వహణ ,పోలీస్ రికార్డ్స్, పోలీసుల విధి నిర్వహణ తదితర అంశాలను విద్యార్థులకు వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రంలో ఏ ఎస్సై గాలయ్య,పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిల విషయంలో ప్రభుత్వ విధానం సరికాదు

**- బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 (జనం సాక్షి) :** రాష్ట్రంలో ఫీజు బకాయిల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ విధానం సరిగాలేదని నారాయణ పేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యా సంస్థలతో మంత్రులు జరిపిన చర్చల్లో ఇచ్చిన మాటను అమలు చేయడం ప్రభుత్వం బాధ్యత అన్నారు.ఇప్పటికీ బకాయిలు విడుదల చేయక పోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులతో ముక్కు పిండి ఫీజులు కట్టించుకుని సర్టిఫికెట్లు ఇస్తున్నాయని ఫీజు చెల్లించని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని అన్నారు. దాంతో ఆ విద్యార్థులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పోగొట్టుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బకాయిలు చెల్లించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థుల వెంట ఉండి బిజెపి ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు.

# అరుదైన రోడ్డుకు మహర్దశ

పదుల సంఖ్యలో కిలో మీటర్ల మేర తగ్గడం, తక్కువ సమయంలో చేరుకునేందుకు ఈ మార్గం ఎంతో సులభతరం కానుంది. త్వరలోనే టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి విడతల వారీగా పనులను పూర్తి చేసేందుకు ఈ పాటికే ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించింది.

**అత్యంత పెను ప్రమాదకరంగా అల్లాదుర్గం - మెటల్ కుంట రోడ్డు**

దశాబ్దాల కాలంగా చిన్నపాటి మరమ్మతు లకు నోచుకోక పోవడంతో ఎంతో అరుదైన రోడ్డుకు కనీసం మరమ్మతులు చేపట్ట లేకపో యింది. ఈ ఏడాది కురిసిన అతి భారీ వర్షాలతో రోడ్డుపై ఏర్పడ్డ మోకాలు లోతు గోతులు, వరద నీరు వచ్చి చేరడంతో ప్రయాణికులు, వాహన చోదకులు నానా


జనంసాక్షి
జనంసాక్షి
మెదక్ - మహబూబ్‌నగర్
www.janamsakshi.org
మంత్రి ఇలాకాలో
పొంచున్న ప్రమాదం

అవస్థలు పడ్డారు. రోడ్డుపై ఉన్న గోతులను గుర్తించక ప్రమాదంలో పలువురు మృత్యువాత పడ్డారు. ప్రధానంగా న్యాల్ కల్ మండలంలోని గంగువార్, రుక్మాపూర్, రాయికోడ్ మండలంలోని సిరూర్, మనూర్ మండల పరిధిలోని రాయిపల్లి వంతెన, వట్టిపల్లి మండల పరిధిలోని పలుచోట్ల వేల సంఖ్యలో రోడ్డుపై ఏర్పడ్డ బీటలు, గోతులు అత్యంత పెను ప్రమాదకరంగా మారాయి. ఏర్పడ్డ గోతులతో అటువైపుగా వాహనాల రాకపోకలు పలుమార్లు నిలిచిపోయాయి. ఎట్టకేలకు రోడ్డు విస్తరణకు నిధులు మం జూరు కావడంతో ప్రయాణికులు, వాహన చోదకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అత్యంత పెను ప్రమాదకంగా మారిన రోడ్డు దుస్థితిపై "జనం సాక్షి" పలుమార్లు కథనాలు ప్రచూరించిన విషయం పాఠకుల కు తెలిసిందే. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రా ంగం త్వరితగతిన, నాణ్యతతో రోడ్డు విస్తర ణ పనులను పూర్తి చేయాలని ప్రయాణికు లు, వాహన చోదకులు కోరుతున్నారు.



## భక్తి శ్రద్ధలతో రామాలయంలో
# కార్తీక ఆకాశ దిపోత్సవం

**- పరమశివునికి, దత్తాత్రేయునికి ప్రత్యేక అభిషేక పూజలు**

**నాగర్ కర్నూల్, అక్టోబర్ 23 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో కార్తిక దీపారాధన, ఆకాశ దిపోత్సవం వేద మంత్రో చరణాల మధ్య భక్తిశ్రద్ధలతో గురువారం నాడు పరమశివునికి దత్తాత్రేయ స్వామికి అభిషేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరద రాజన్ అయ్యంగార్ తెలిపారు. ఈ మాసంలో కార్తీక దీపారాధన, ప్రదోషకాలంలో ఆకాశదీపంను దర్శనం చేయడం ఎంతో పుణ్యఫలం అని అన్నారు. ఈ రామాలయంలో భక్తులకు కార్తీక దీపరాధనకు, ప్రమిదలు,వత్తులు, నువ్వుల నూనె, ఇతర పూజా ద్రవ్యాలు కూడా ప్రతిరోజు ఉచితంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీపారాధన అనంతరం ఆకాశ దీపోత్సవం నిర్వహించి తదుపరి ప్రదక్షిణలు చేసినట్లు తెలిపారు. అనంతరం సామూహిక విష్ణు సహస్ర పారాయణ పఠనం భక్తులచే చేసినట్టు తెలిపారు అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు తిరువెంగళాచార్యులు, అర్థం రవీందర్, గొల్ల రాములు, విజయకుమార్, శ్రీనివాసులు, సుధాకర్ మన్నెపు రెడ్డి, రమాదేవి, శారద, బాల్ సాగర్, పుల్లయ్య, సుజాత, యాదమ్మ, మహిళలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న ప్రాచీన కళను కాపాడుతున్న నక్క నరసింహ

**వీపనగండ్ల అక్టోబర్ 23 ( జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలో దీపావళి పండగ గంగమ్మ జాతర (పాముకాటు) సందర్భంగా ప్రతి సంవత్సరం శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వీధి నాటకం బ్రహ్మంగారి నాటక పంతులు నక్క నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మంగారి వీధి నాటక పంతులు నక్క నరసింహ మాట్లాడుతూ ప్రాచీన కళలు కనుమరుగు కాకుండా ప్రతి సంవత్సరం గ్రామ పెద్దల ప్రజల సహకారంతో దీపావళి గంగమ్మ జాతర పాము కాటు సందర్భంగా గ్రామ ప్రజలను ఉత్తేజ పరచడానికి శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వీధి నాటకం ఎంతో అద్భుతంగా ప్రదర్శిస్తారు. కళా ప్రదర్శన సిద్దయ్య, బ్రహ్మం, పైరు సాయబు ఆదండి, బ్రహ్మంగారి జీవ సమాధి వరకు, కల ప్రదర్శన కనపరుస్తాయన్నారు. శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వీధి నాటక కళాకారులు కర్నూలు జిల్లాకు చెందిన శ్రీ లక్ష్మీ డ్రామా కంపెనీ కళాకారుల చేత గ్రామ ప్రజలను ఎంతో ఉత్తేజపరిచారని అన్నారు. బ్రహ్మంగారి వీధి నాటకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన, పంతులు నక్క నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు కమిటీ అధ్యక్షుడు పోతుల వెంకటరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సిహెచ్ వెంకటయ్య, వైయస్ వెంకటయ్య, వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలు ప్రక్రియపై అవగాహన కల్పించాలి

**- గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**






**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 23 (జనం సాక్షి)**
పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు స్లాట్ బుకింగ్‌పై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. గురువారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో సిసిఐ ద్వారా ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాలు,పత్తి సేకరణ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని కనీస మద్దతు ధర చెల్లించి సోమవారం నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ ఫోన్‌లో కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని పత్తి విక్రయానికి స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డిజిటల్ క్రాప్ సర్వే సమయంలో రైతులు ఇచ్చిన ఫోన్ నెంబర్లు ప్రస్తుతం మారితే అప్డేట్ చేసుకునేలా ఏఈఓలు సహకరించాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా జిల్లాలో మొత్తం మూడు పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, గద్వాలలో రెండు, అలంపూర్‌లో ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సిసిఐ ఆదేశాల ప్రకారం రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా తేమ శాతంపై సంబంధిత వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో 2.24 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.8,110 చొప్పున చెల్లించడం జరుగుతుందన్నారు. సిసిఐ, వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో పత్తి కొనుగోలుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ, జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి జగ్గు నాయక్, డీఎస్పీ మొగిలయ్య,ఏడీఏ సంగీతలక్ష్మి,ఇతర వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఓపెన్ హౌస్

**- జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీ కె. శంకర్**



**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 23 (జనం సాక్షి)**
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా గురువారం పాఠశాల, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు పోలీస్ వినియోగించే ఆయుధాలు పోలీసులు అత్యవసర సమయంలో ఉపయోగించే పనిముట్లపై ప్రత్యేకంగా స్థానిక పోలీసు ఏ.ఆర్. హెడ్ క్వార్టర్స్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు ఎస్పీ కె.శంకర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలు, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొని పోలీసు చేసే విధులపై, పోలీసుల వినియోగించే ఆయుధాలపై, పోలీసులు బాంబులను కనుగొని పనిముట్లపై, యంత్రా లపై అదేవిధంగా దొంగలను పట్టుకునేందుకు అనువుగా ఉండే వేలిముద్రలను కనుగొనే విధానాలపై, మాదక ద్రవ్యాలను, బాంబులను, పేలుడు పదార్థాలను కనుగొనే జాగిలాల పనితీరును,షీ టీం,భరోసా,ట్రాఫిక్,సైబర్ నేరాల నియంత్రణ విభాగాల పని విద్యార్థులకు సవివరంగా వివరించడం జరిగింది. జిల్లా అదనపు ఎస్పీ స్వయంగా విద్యార్థులకు ఆయుధాల పనితీరు, వేలిముద్రంలో కనుక్కునే విధానం,పోలీసు వ్యవస్థలో జాగిలాల పనితీరు పై విద్యార్థినులకు వివరించారు. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ, వారు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ మూడు రోజులు పాటుగా చేసే కార్యక్రమాలలో ప్రజలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని అన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖ లోని వివిధ విభాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు పూర్తి అవగాహనను కల్పించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా వేధింపులకు గురయ్యే మహిళలకు షీ టీం అందిస్తున్న సేవలు, బాధిత మహిళల కు భరోసా కేంద్రం అందిస్తున్న సేవలు,సైబర్ క్రైమ్ విభాగం పనీతిరు, బాధితులు సంపాదించాల్సిన హెల్ప్ లైన్,మాదాక ద్రావ్యాల పర్యావ్యసనలు,ట్రాఫిక్ నియమాలు, ఆయుధాలను వివరించే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,ఆయుధాలు తయారీ కేంద్రాలు, తయారీ సంవత్సరం, తయారు చేసే సంస్థ, తయారు చేసిన దేశాల పేర్లు వివరాలను వెల్లడించారు.

అదేవిధంగా బాంబు స్క్వాడ్ బృందం వారు విఐపి ల సందర్శన సమయంలో రోడ్డుకు ఇరువైపులా ప్రయాణించే దారులు కల్వర్టులు హెలికాప్టర్ నిలుపు ప్రదేశాలు బాంబులు తనిఖీ చేయడం వినియోగించే పరికరాలు డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్ నాన్ లీనియర్ జంక్షన్ డిటెక్టర్ హ్యాండ్ మెటల్ డిటెక్టర్ డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ లాంటివి విద్యార్థులకు సవివరముగా వివరించారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు,ఆర్.ఐ వెంకటేష్,ఆర్మ్స్ ,ఫింగర్ ప్రింట్, షీ టీం, భరోసా, ట్రాఫిక్, ఆంటీ డ్రగ్ యూనిట్, సైబర్ క్రైమ్, డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి వాకిటి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం

**నర్వఅక్టోబర్ 23(జనంసాక్షి):** నర్వ మండలం కేంద్రంలో రైతు వేదిక నందు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ నర్వ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు ఏ రవికుమార్,వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో కంటి పరీక్షలశిబిరన్ని ప్రారంభించారు,మక్తల్ నియోజకవర్గం నర్వ గ్రామంలో మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో నర్వ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో గ్రామ పరిసర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా150మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా80 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది, నర్వ మండలం లోని చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు.సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న రీతిలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటి చూపు ఉండాలనే ఉద్దేశంతో మంత్రి వాకిటి శ్రీహరి సూచన మేరకు వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో ఇప్పటికే మక్తల్,కృష్ణ మాగనూర్,ఉట్కూర్ మండలాల్లోని వివిధ గ్రామాల వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేలాది సంఖ్యలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి దాదాపు కొన్ని వందల మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడంతోపాటు కళ్ల అద్దాలుమందులు అందజేయడం జరిగిందని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు తెలిపారు.కంటి చూపు సమస్యలతో చాలా ఇబ్బందులకు గురయ్యే వారమని, కనీసం తమ అవసరాలు సైతం చేసుకోలేక ఇతరులపై ఆధారపడే స్థితిలో ఉన్న తమకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి తమకు కంటిచూపు పూర్వపు స్థితిలో తీసుకువచ్చి తమ కంటి సమస్యలను దూరం చేసిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి, శ్రీహరన్న సేవాసమితి సభ్యులకు ప్రజలు ధన్యవాదములు తెలిపారు.రాబోయే రోజుల్లో వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి నియోజక వర్గంలో ఎక్కడ కూడా కంటి సమస్యలు ఉన్నవారు లేకుండా ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటిచూపు అందించాలన్నదే తమ ధ్యేయమని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు చెబుతున్నారు. కార్యక్రమంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్, మహమ్మద్ హుస్సాముద్దీన్,మహమ్మద్ అఫ్రోజ్,నరసింహ,నర్వ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు శరణప్ప,నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి,గడ్డం నరసింహ,డైరెక్టర్ నరేష్, బి.నరసింహ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వైద్య నిపుణులు ప్రమోద్,సత్యంగౌడ్,ఖాజా మైనుద్దీన్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# సృజనాత్మకతను పెంచేవిధంగా విద్య

ఆమె సూచించారు. కేడీపీ పరిధిలోని 19 పైలట్ పాఠశాలలు, జిల్లాలోని 16 పీఎం శ్రీ పాఠశాలల్లో ఫైనాన్షియల్ లిటరసీ (ఆర్థిక సాక్షరత) కార్యక్రమం ప్రారంభించు న్నట్లు తెలిపారు.విద్యార్థులు ఆదా, ఖర్చు నియంత్రణ, బ్యాంకింగ్ డిజిటల్ లావాదేవీల ప్రాముఖ్యతను అర్థం చేసుకునేలా అవగాహన కల్పించబడు తుందన్నారు. విద్యాశాఖ చేపడుతున్న అన్ని కార్యక్రమాలను ఒకే వేదికపై సమన్వయ పరచుతూ చదువుల పండగ" పేరుతో సమగ్ర విద్యా కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. ఇందులో స్పెల్ బీ, క్విజ్ పోటీలు, రీడింగ్ క్యాంపెయిన్, ఆస్ట్రానమీ క్లబ్‌లు, ఎస్సెస్సీ కార్యాచరణ ప్రణాళిక వంటి పలు కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, నేర్చుకునే తపన మరింత పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో పఠన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నవంబర్ 1 నుండి అన్ని పాఠశాలల్లో రీడింగ్ క్యాం పెయిన్ ప్రారంభించనున్నారని, ఓరల్ రీడింగ్ ఫ్లూయెన్సీపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులు ప్రతిరోజూ చదివే అలవాటు ఏర్పరచుకోవాలన్నారు. కెజిబీవీలు, టీజీఎ ఎస్ పాఠశాలలు, హాస్టళ్లలో ఆస్ట్రానమీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విద్యార్థులు ఖగోళ విజ్ఞానంపై ఆసక్తి కనబరచి, పరిశీలనా దృష్టితో అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కోసం లైఫ్ స్కిల్స్, ఆరోగ్య అవగాహన, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పఠనోత్సాహం పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. మండల విద్యా అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి, ప్రతి కార్యక్రమం పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

## లారీ ఢీకొని ఇద్దరు మృతి

**సదాశివపేట అక్టోబర్23(జనం సాక్షి)** జాతీయ రహదారి 65 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన గురువారం సదాశివపేటలో చోటుచేసుకుంది. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేనేజ్ 65 రహదారిపై బిఎస్ఎన్ఎల్ కాలనీ సమీపంలో





పటేల్ బ్రిడ్జి వద్ద జహీరాబాద్ వైపు వెళ్తున్న లారీ బైకును వెనక నుండి ఢీకొట్టగా బైక్పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలై చనిపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతులు మహమ్మద్ పాషా (45) తండ్రి మహమ్మద్ గౌస్, వృత్తి మెకానిక్, అతడి స్నేహితుడు ఎమ్‌డి యూసుఫ్ తండ్రి అబ్దుల్ అజీజ్ పని నిమిత్తం జహీరాబాద్ వైపు మోటార్ సైకిల్ పై వెళుతుండగా పిఎస్ఎంఎల్ కాలనీ సమీపానికి రాగానే అదే సమయంలో జహీరాబాద్ వైపు వెళ్తున్న లారీ (టిఎస్ 52ఏ ఈ 6368) డ్రైవర్ అజాగ్రత్తతో వేగంతో నడిపి మోటార్ సైకిల్‌ను వెనక నుండి ఢీకొట్టడంతో మహమ్మద్ పాషా, ఎండి యూసుఫ్‌లు తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు మహమ్మద్ పాషా కుమారుడు ఎండి ముజీహిద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ వెంకటేష్ తెలిపారు.

# ఏటీఎం దొంగను పట్టుకున్న మహమ్మదాబాద్ పోలీసులు

**20 వేల నగదు బైక్ స్వాధీనం**

**ఏటీఎం దొంగ రిమాండ్ కు తరలింపు**

**మహమ్మదాబాద్ పోలీసులను**

**అభినందించిన ఎస్పీ, డిఎస్పి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి)** గత కొన్ని నెలలుగా ఏటీఎంల దగ్గర మాటు వేసి అమాయకుల దగ్గర ఏటీఎంలో మార్చి ఖాతాల వేలాది రూపాయలు చోరీచేసిన దొంగను మహమ్మదాబాద్ పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. మహ్మదాబాద్ ఎస్ఐ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కావలి చెన్నయ్య అనే వ్యక్తి మోసపూరితంగా సహాయం చేస్తానని నమ్మించి అమాయకుల దగ్గర ఏటీఎంలో మార్చి వారి కోడును తెలుసుకొని వేలాది నగదును దొంగిలించినాడు ఇదే తరహాలో మండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకు దగ్గర ఏప్రిల్ నెలలో మహమ్మదాబాద్ హాస్టల్లో పనిచేస్తున్న,శంకరయ్య యొక్క ఏటీఎం దగ్గరకు వచ్చి డబ్బులు తీసుకోవడానికి సహాయం చేస్తానని చెప్పి 57,వేల ఎనిమిది వందల రూపాయలు బొమ్మికుంట తండాకు చెందిన రవి ఏటీఎం ద్వారా 30.వేల నగదు లింగాయపల్లి తండాకు చెందిన ఓ వ్యక్తి ఏటీఎం కార్డు ద్వారా 28,వేల500 దొంగిలించినాడు మోసపోయిన వ్యక్తులు మహమ్మద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఈ కేసును సుమోటోగా స్వీకరించి దర్యాప్తు వేగవంతం చేశారు. గతంలో ఈవ్యక్తిపై మహబూబ్ నగర్ టూటౌన్,కొడంగల్, కులకచ్చర్ల, కొందుర్గు, పోలీస్ స్టేషన్లో కేసు నమోదు




అయ్యాయి.చివరకు మహమ్మదాబాద్ పోలీసులు కేసును సవాలు తీసుకొని కానిస్టేబుల్ అశ్వాహకు,డేనియల్,సురేష్, లా సహ కారంతో దొంగను పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ జానకి,డిఎస్పి వెంకటేశ్వర్లు,సిఐ గాంధీ నాయక్, గార్ల ఆదేశాల మేరకు మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి దొంగను గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు.

## మంజీరా నదిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**సంగారెడ్డి, అక్టోబర్ 23(జనం సాక్షి)** సంగారెడ్డి జిల్లా జోగిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోళ్లపాడు గ్రామ చెక్‌డ్యామ్ వద్ద మంజీరా నదిలో సుమారు 25 నుండి 30 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని పురుష మృతదేహం లభ్యం అయింది. వయస్సు సుమారు 25 నుండి 30 సంవత్సరాలు ఉంటుందని, మృతుడు హిందువుగా గుర్తించబడిందని తెల్లగా ఉండి తెలుపు రంగు చొక్కా నీలిరంగు జేబుతో ఉంది. ఈ మృతదేహానికి సంబంధించిన ఏవైనా సమాచారం లేదా మిస్సింగ్ కేసులు నమోదు అయినట్లయితే, దయచేసి వెంటనే కింది నంబర్లను సంప్రదించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామని వివరాలకు జోగిపేట్ పోలీస్ స్టేషన్: 87126 61836, జోగిపేట్ ఎస్.ఐ: 87126 56753 సంప్రదించాలని పోలీసులు తెలిపారు.